క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన అవసరం



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు పూల మొక్క అందిస్తున్న తోకల రాజేష్‌బాబు

ఏలూరు (టూటౌన్): ఎస్సీ,ఎస్టీ చట్టాలపై ఆయా సామాజిక తరగతుల వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా ఇటీవల నియమితులైన తోకల రాజేష్ బాబు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తోకల రాజేష్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాపాడతానని, వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో వాహన తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ వరప్రసాద్

ఏలూరు టౌన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ కేవీఎస్ వరప్రసాద్ కోరారు. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఆయన వాహన తనిఖీలు చేశారు. నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతోన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలు వాహనాలను తనిఖీ చేసి నిబంధనలు పాటించని వాహనదారులకు చలానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఏలూరు నగరంలో రోడ్లపైకి వచ్చే వాహనదారులు తమ వాహనాలకు రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలన్నారు. మోటారు సైకిళ్లు అతివేగంగా నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ఏలూరు ట్రాఫిక్ ఎస్సై బి.శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

ఏలూరు అభివృద్ధికి పటిష్ట ప్రణాళిక

ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని



వివరాలు తెలుపుతున్న అధికారులు, సిబ్బంది

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళుతున్నామని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష చేశారు. ఏలూరు నియోజకవర్గంలో రహదారుల మరమ్మతులు, నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా రహదారుల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలన్నారు. శనివారపుపేట కాజ్‌వేపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, నిమ్మకాయల యార్డు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని చెప్పారు. మంజూరైన నిధులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నాడు–నేడు, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, డ్రెయినేజీలు, అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు, నగర శివారు ప్రాంతాల్లో పంట కాలువల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, నగరపాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

సంక్షేమంపై అవగాహన కల్పించాలి

ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్



ఎంపీ శ్రీధర్‌ను కలిసిన శివరావు, అనిల్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న ప్రతి సంక్షేమ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేలా జేసీఎస్ కృషి చేయాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ శ్రీధర్‌ను ఏలూరు జిల్లా జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు (జేసీఎస్) జిల్లా కోఆర్డినేటర్లు వైఎస్‌వీ శివరావు, చింతా అనిల్‌కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ రాబోమే 2024 సార్వత్రిక ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయి నుంచీ బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 2019 ఎన్నిక మేనిఫెస్టోను 90 శాతానికి పైగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారని గుర్తుచేశారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసిన నాయకులు ఎవరూ లేరన్నారు. ప్రతి పేదవానికీ మేలు చేయాలనే తపన, ఆకాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నను ఆశీర్వదించేలా ప్రతి కార్యకర్తా, నాయకుడు, అభిమాని చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



రోగులకు మందులు, మెడికల్ రిపోర్ట్ అందిస్తున్న 15 డివిజన్ కార్పొరేటర్ రాము



కోటేశ్వరదుర్గాపురంలో వృద్ధురాలికి కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఏలూరు రూరల్: ఏలూరు మండల కోటేశ్వరదుర్గాపురంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 8 గంటలను ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, సిబ్బంది సుమారు 150 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ పరివేక్షణలో తహసీల్దార్ జె శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు వర్రీ నారాయణరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు పరిశీలించారు. 15 డివిజన్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కార్పొరేటర్ తంగెళ్ల రాము పాల్గొన్నారు. ప్రభుత్వం రోగులకు అందించే సేవల వివరాలను ఆయన ప్రజలకు వివరించారు. పలువురు రోగులకు వైద్య పరీక్షల రిపోర్టులు అందించారు.

జిల్లా అభివృద్ధికి కృషి



డీఆర్‌ఓ వెంకటేశ్వర్లును కలిసిన జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నాయకులు

ఏలూరు(మెట్రో): జిల్లా అభివృద్ధికి ప్రజలు, అధికారుల సహకారం ఎంతో అవసరమని జిల్లా నూతన రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రమేష్‌కుమార్, ఎం.ప్రమోద్‌కుమార్‌లు కలిశారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ పాత్ర కీలకం అని, తాను ఎప్పుడూ అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు సమష్టిగా విధులు నిర్వహించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని రమేష్‌కుమార్, ప్రమోద్‌కుమార్‌లు డీఆర్‌ఓకు వివరించారు.

‘సీఆర్ఆర్’లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ సహకారంతో స్థానిక వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 65 మంది విద్యార్థులు రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి కరస్పాండెంట్ కె.హరి రామకృష్ణంరాజు మాట్లాడుతూ తల సేమియా చిన్నారుల కోసం ప్రతి సంవత్సరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఐదు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్టేనన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే వరప్రసాదరావు, లైన్స్‌క్లబ్ సభ్యులు కె.వేణుబాబు, కె.పద్మావతి, ఎన్ఎస్ఎస్ పీఓ వి.ప్రణవ్, పీఆర్‌ఓ కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

ద్వారకాతిరుమల: వ్యక్తి అదృశ్యంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేశారు. మండలంలోని పంగిడిగూడెంకు చెందిన గుర్రం నాగేశ్వరరావు గత నెల 30 నుంచి కనబడటం లేదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై టి.సుధీర్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబర్ 94407 96653కు తెలియజేయాలని కోరారు.

ఎమ్మెల్యేని కలిసిన సీఐ

ద్వారకాతిరుమల: ఎమ్మెల్యే తలారి వెంకట్రావును భీమడోలు సీఐ బి.భీమేశ్వర రవికుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఆయన శ్రీవారి క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు. అర్చకుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. అనంతరం భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ద్వారకాతిరుమలలో ఉన్న ఎమ్మెల్యే తలారిని కలిసి, మొక్కను అందజేశారు. ఆయన వెంట ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్ తదితరులున్నారు.

డిగ్రీ కళాశాలలో నేత్ర వైద్య శిబిరం



డిగ్రీ విద్యార్థులకు నరేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏలూరు రోటరీ క్లబ్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత విద్యార్థులకు కంటి సమస్యలు, చికిత్సలపై అవగాహన ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబు అధ్యక్షత కల్పించారు. కళ్ల ప్రాధాన్యతను వివరించారు. ఏలూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్ రోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రోటరీ పూర్వపు గవర్నర్ పి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ చేసే కార్యక్రమాలను వివరించారు. నేత్ర వైద్య నిపుణుడు జి.తేజస్విని మాట్లాడుతూ కళ్లకు వచ్చే సాధారణ సమస్యలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో సీపీడీసీ సభ్యుడు ఎల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.విజయ్‌కుమార్, రోటరీ సభ్యులు వి.నాగమణి ప్రియ, సీహెచ్ సుధీర్, బీఎస్‌పీ ప్రసాద్, పార్వతీ రామచంద్రన్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంఘిక మాధ్యమాలతో అప్రమత్తంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విశ్వం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థినులు సాంఘిక మాధ్యమాలతో అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని వ్యక్తులతో సంభాషించడం, వారి మాధ్యమాలను అనుసరించడం చేయరాదని ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విశ్వం హెచ్చరించారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, దిశ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి డీఎస్పీ ఎన్ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి స్థానిక కోటదిబ్బ కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు దిశ చట్టం, మహిళా చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విశ్వం మాట్లాడుతూ సోషల్ మీడియా మాధ్యమాల్లో వ్యక్తిగతమైన సమాచారం, ఫొటోలు ఇతరులకు షేర్ చేయరాదని అన్నారు. ఏదైనా ఆపద సమయంలో దిశా కాల్ సెంటర్ నెంబర్ 112 ఉపయోగిస్తే ఐదు నిమిషాల కాలవ్యవధిలో బాధితులకు పోలీసు సహాయం అందిస్తామని, స్కూల్ పరిసర ప్రాంతాలలో ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే దిశా యాప్‌లో ఉన్న ఎస్ఓఎస్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్‌ను మూడుసార్లు అటు ఇటు కదిలిస్తే బాధితుల సమాచారం దిశా కమాండ్ కంట్రోల్‌కు అందుతుందని వివరించారు. కార్యక్రమంలో దిశ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ టెన్నికాయిట్ పోటీల్లో మెరిసిన హేమమాధురి



డబుల్స్ విభాగంలో బ్రాంజ్‌మెడల్స్ సాధించిన హేమమాధురి, మౌనిక

ఏలూరు రూరల్: సౌతాఫ్రికాలో జరిగిన టెన్నికాయిట్ వరల్డ్ కప్ పోటీల్లో పశ్చిమగోదావరి క్రీడాకారిణి జి.హేమమాదురి బ్రాంజ్ మెడల్ సాధించిందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి సంపంగి తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 8 వరకు సౌతాఫ్రికాలో 5వ టెన్నికాయిట్ వరల్డ్ కప్ పోటీలు జరుగుతున్నాయని, శుక్రవారం జరిగిన జూనియర్ డబుల్స్ విభాగంలో విశాఖపట్టణం క్రీడాకారిణి ఆర్ మౌనికతో కలిసి హేమమాదురి తృతీయస్థానంలో నిలిచిందని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన ఈ క్రీడాకారిణి పలుసార్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి బాలికల్లో స్ఫూర్తి నింపిందని పేర్కొన్నారు. విజేతలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ యు.రాంప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.రవీంద్ర అభినందించారు.

పాదయాత్ర పోస్టర్ విడుదల



ఎమ్మార్పీఎస్ పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేసిన కార్యకర్తలు

ఏలూరు రూరల్: ఎస్సీ వర్గీకరణ కోరుతూ నేడు అలంపురం నుంచి హైదరాబాద్ వరకు ప్రారంభమయ్యే ఎమ్మార్పీఎస్ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కందుల రమేష్ కోరారు. శుక్రవారం తంగెళ్లమూడి కూడలిలో మహాపాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల సామాజిక న్యాయం కోసం మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని వివరించారు. ఎస్సీల్లో వెనకబడిన ఉపకులాల ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలంటే వర్గీకరణ జరగాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాబోయో శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని కోరారు. ఇందుకోసం నిర్వహించే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బయ్యారు రాజేశ్వరరావు, నమ్మిన నాగార్జున, నమ్మిన లక్ష్మి, గూడూరు రాజేష్ బాబు, అయినపర్తి మాధవరావు, కొమ్ముజాన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గాత్ర సంగీత కచేరి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, హిందూ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 8న నగరంలో గాత్ర సంగీత కచేరి నిర్వహిస్తున్నట్టు ఫైన్‌ఆర్ట్స్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు పరిమి సావిత్రి, దువ్వి హేమ సుందర్, వైఎంహెచ్ఏ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు యర్రా సోమలింగేశ్వర రావు, కేవీ సత్యనారాయణ తెలిపారు. గుడిపాటి గోపాలకృష్ణమూర్తి జ్ఞాపకార్థం వైఎంహెచ్ఏ హాలులో సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందని తెలిపారు. ఆలిండియా రేడియో టాప్‌గ్రేడ్ కళాకారులు డీవీ మోహన కృష్ణ గాత్రం, పెరవలి జయ భాస్కర్ మృదంగం, వయోలిన్ అధ్యాపకుడు పెరవలి నంద కుమార్‌కచేరి నిర్వహిస్తారని తెలిపారు.

డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టేవారికి పెన్షన్ పెంచాలి



డప్పు కళాకారులు, చెప్పులు కుట్టే కార్మికులు

ఏలూరు (టూటౌన్): డప్పు కళాకారులు, చెప్పులు కుట్టే కార్మికులకు పెన్షన్ పెంపుదల చేయాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్ఆర్‌పేటలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా డప్పుకళాకారులు, చెప్పులు కుట్టే కార్మికుల జీవన విధానం ఎంతో భారంగా ఉందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పెన్షన్ పెంపుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కపాము చంటి, నాయకులు బుల్ల రవికుమార్, స్టాలిన్, గొరిందపల్లి సుబ్బారావు, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి సంతకాల సేకరణ



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఏలూరు (టూటౌన్): పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9, 10 తేదీల్లో సంతకాల సేకరణ, 12,13 తేదీలలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాలను నిర్వహించాలని వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల సమావేశం బద్దా వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్యలు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. కేంద్రంలోని మోదీ – షాల ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 విద్యుత్ సంస్కరణల చట్టంలో భాగంగా విద్యుత్ రంగంలో ట్రూ అప్ టారిఫ్, సర్దుబాటు, సర్వీసు, అదనపు చార్జీలు పేరుతో భారాలు వేయడం సరికాదని అన్నారు. సీపీఐ జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, సీపీఎం జిల్లా నాయకులు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఆహ్వానపత్రం విడుదల

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారి దివ్యసన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 15 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రాన్ని ఆయన విడుదల చేశారు. వీరంపాలెం బాలా త్రిపురసుందరి పీఠం ఆధ్యాత్మిక ప్రతినిధి ఈమని శశికుమార్, ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్ ధనకుమార్ ఆలయ విశిష్టతను వివరించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	37
డీ.తిరుమల ఏలురు బీహెచ్ఈఎల్	22.15	31
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	22
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	29
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	33
ఏలూరు బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	26
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	29
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	31
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	18	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	36	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	36	ములక్కాడలు	05-07
బెండకాయలు	24	కంద	40
పచ్చిమిర్చి	36	బీట్‌రూట్	38
కాకర కాయలు	24	కీరా దోస	40
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	20	అల్లం	120-240
క్యారెట్	36	కొత్తిమీర (కట్ట)	35
దొండకాయలు	24	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	32	తోటకూర	12
గోరుచిక్కుడు	34	గోంగూర	06
దోసకాయలు	24	పుదీనా	05
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	78
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	40
		నిమ్మకాయలు (డజను)	--